





తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
శుక్రవారం 6-9-2024 పేజీలు : 8


# సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**- వారి ప్రోత్సాహంతోనే ఇంతటి వారం అయ్యాం - వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ,సెప్టెంబర్5:** సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె. ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటే గురువులు ఎంతో సంతోషపడతారని పేర్కొన్నారు. ప్రతి విజేత కూడా తన విజయానికి కారణం గురువులే అని చెబుతుంటారని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేది ఉపాధ్యాయులేనని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను మరింత మెరుగు పరిచే విధంగా గురువులు తోడ్పాటునందించి ఉన్నత స్థాయికి చేరడంలో కృషి చేస్తారన్నారు. కరోనా సమయంలో పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇవ్వడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. విద్యార్థులను సమగ్ర మూర్తిమత్వంతో గురువులు తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నవారికి అభినందనలు తెలియజేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది గురువులేనని పేర్కొన్నారు.

# కెనాల్స్, చెరువుల పునరుద్ధరణ

**తక్షణం టెండర్లు పిలవండి**

**అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్**

**మహబూబాబాద్,సెప్టెంబర్5:** భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంభవించిన వర్షపు ఉధృతికి జరిగిన నష్టంపై గురువారం నాడు నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు, కాలువల పునరుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెంటనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్ చెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని వాస్తవాలు వెలుగు చుశాయన్నారు.రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన



కనిపించలేదన్నారు. తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఒక దగ్గర రెగ్యులేటరీ జామ్ అయ్యిందన్నారు. మరోచోట షట్లర్ ఎత్తుతుంటే తెగిపోయిందన్నారు. ఈ తరహా సంఘటనలు మరోసారి పునరావృతం అయితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు సీఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్‌సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, హరేరాం, శంకర్.. నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, డిప్యూటీ ఈఎన్‌సీ కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు-మన బడి'ని మధ్యలోనే ఆపేసిన ప్రభుత్వం

**విద్యావ్యవస్థల మరింత బలోపేతం కావాలి**

**గురుపూజోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట,సెప్టెంబర్5:** విద్యావ్యవస్థ ఇంకా బలోపేతం కావాలని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీసీ భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా గురువారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో హరీష్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురు పుజోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ గురువులు అందరికీ గురు పుజోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులకు సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని వివరించారు. ఎవరికి దొరకని గౌరవం ఒక ఉపాధ్యాయునికి దొరుకుతుందని అన్నారు. సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయులు ఎప్పుడు సిద్దిపేట గౌరవాన్ని కాపాడారని చెప్పారు. రాష్ట్రంలో పదోతరగతి ఫలితాల్లో సిద్దిపేటను రెండో స్థానంలో ఉపాధ్యాయులు నిలిపారని ప్రశంసించారు. రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా ట్రిబుల్ ఐటీలో మొదటిస్థానంలో ఉందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ తెలంగాణలోని పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టారని చెప్పారు. 'మన ఊరు – మన బడి' పథకంలో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా ప్రారంభించామని తెలిపారు. మన ఊరు – మన బడి' పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలోనే ఆపేసిందని ఆరోపణలు చేశారు.రాష్ట్రంలో 1700 ప్రభుత్వ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులకు సంబంధించిన నాలుగు డీఏలు ఇంకా పెండింగ్?లో ఉన్నామని..వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల్లో ఉచిత కరెంటు లేదని.. స్కవెంజరు?లు లేరని చెప్పారు. విద్యా వలంటీర్లు, ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని తీసివేతలు, ఏరివేతలు కోతలు పెడుతున్నారని ఆరోపణలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యా నిలయంగా సిద్దిపేటను మార్చుకున్నామని చెప్పారు.

# మున్నేరు నది పరివాహక ప్రాంత పంటచేలు నేలమట్టం

**ముదిముగొండ మండలం వల్లాపురం మరియు చింతకాని మండలం నామవరం పంట చేలు**



**అక్షర విజేత ముదిగొండ :-**పైకి తేలిన పంటచేలు తుఫాన్ బీభత్సానికి గురైన మున్నేరు పరివాహక ప్రాంత పంటచేలు పూర్తిగా నేలమట్టమయ్యాయి కొన్నిచోట్ల పంట చేనుతోపాటు సుమారు అడుగుమేర భూమిపై పొర లేచిపోయింది భరించలేని రీతిలో పంట నష్టం జరిగింది ముదిగొండ మండలం వల్లాపురం మరియు చింతకాని మండలం మత్కేపల్లి నామవరం ఈ రెండు గ్రామాల మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు కేవలం ఈ రెండు గ్రామాలకు సంబంధించి సుమారు 600 వందల ఎకరాల మేర వరి పత్తి మిరప పెసర కంది పంటలు పూర్తిగా ఏటిపాలయ్యాయి కొన్ని భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోయాయి ఎక్కువగా మున్నేరు నది పరివాహక ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారు కావున ప్రభుత్వం వారు త్వరితగతిన స్పందించి ఈ రైతులకు పంట నష్టపరిహారము మరియు కోతకు గురైన భూములను బాగు చేసుకొనుటకు ఆర్థిక సాయం అందించవలసినదిగా ఇరు గ్రామాల రైతులు మరియు ప్రజలు వేడుకుంటున్నారు.

# బాబోయ్ కుక్కలు

**- భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు**

**- పట్టించుకోని అధికారులు**



**అక్షరవిజేత,జహీరాబాద్/ఝరాసంగం :** ఝరాసంగంలోని పలు ప్రాంతాల్లో కుక్క ల బెడద ఎక్కువవుతోంది కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి పాల్పడే అవకాశం ఉందని గ్రామస్తులు సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లపైకి వెళ్లా లంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు గ్రామంలోని పాలు కాలనీలో పాటు పలు మండల కేంద్రా గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతోంది గతంలో ఆయా గ్రామాలలో కుక్కలను బందించి ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కుక్కల సంతతి సైతం పెరిగింది కుక్కలు దాడులు చేస్తాయని పిల్లలను పాఠశాలకు పంపడం వల్ల భయం ఆందోళనకు గురవుతున్న గ్రామస్తులు రహదారుల వెంట వెళ్లే ప్రజలు మూగజీవాలు పశువుల పైకి కుక్కలు పరుగులు తీసి దాడులు చేస్తున్నాయి ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి వెంట కుక్కలు వెం బడిస్తుండడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కల బారిన చూసి భయపడుతున్నారు గ్రామంలో దాదాపుగా ప్రతీ గ్రామంలో సుమారు 200 నుంచి 300 వరకు సుమారు వెయ్యి పైగా వరకు కుక్కలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా ఉంది ఏంటో చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.ఎప్పుడైనా పిల్లలపై పెద్దలపై ఏ దాడి కైనా పడవచ్చని కుక్కల భయంతో ఉంటున్నారు.అధికారులు వెంటనే స్పందించలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**- ఎస్ఐ నరేష్ కుమార్**



**అక్షరవిజేత,జహీరాబాద్/ ఝరాసంగం :**ఝరా సంగం మండల ఎస్ఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది వినాయక చవితి సెప్టెంబర్ 7న జరుపుకోనున్నారు ఈ సందర్భంగా 11 రోజుల పాటు ఉత్సవాలు వైభవంగా నిర్వహించబడతాయి వినాయక చవితి వేడుకల్లో భాగంగా గణేష్ మండపాలను చాలామంది ఏర్పాటు చేస్తున్నారు అయితే గణేష్ మండపం ఏర్పాటు చేయాలనుకునే వారు పోలీసు వారి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు వినాయక ఉత్సవాల మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని కోరారు.గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి అధికారులు పోలీసులు కొన్ని సూచనలు చేశారు ఉత్సవాల నుంచి నిమజ్జనం వరకు అన్ని వివరాలను అందజేయాలని సూచించారు. మండపం ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలి అలాగే వారు అడిగ్గి వివరాలను కూడా అందజేయాల్సి ఉంటుంది. డీజేలకు అనుమతి ఉండదు. మండపాల దగ్గర సౌండ్ బాక్సులు కూడా నిర్ణీత సమయంలోనే ఉపయోగించాలని సూచించారు.

## ఖమ్మం వరద బాధితుల సహాయార్థం ఖమ్మం జిల్లా పెట్రోలియం

# డీలర్స్ అసోసియేషన్ తరుపున 300 దుప్పట్లు పంపిణీ



**అక్షర విజేత ఖమ్మం :-** జిల్లా కలెక్టర్ పిలుపుమేరకుఖమ్మం వరద బాధితుల సహాయార్థం ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తరుపున 300 బ్లాంకెట్స్ ఖమ్మం జిల్లా కలెక్టర్ కి మరియు జిల్లా పౌర సరఫరాల అధికారి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఖమ్మానికి వరదరాటం చాలా బాధాకరమని ఈ సందర్భంగా వారు అన్నారు ఖమ్మం జిల్లా పెట్రోల్ బంక్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు భవిష్యత్తులో చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేసి నారుఈ కార్యక్రమంలో జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీమతి కూ రపాటి మంజుల,కోశాధికారి రవి కుమార్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మోతుకూరి గోపాల రావు, ఈసీ మెంబెర్స్ దమ్మలపాటి నగేష్,అద్దంకి విప్లవకుమార్,వెగ్గలం శ్రీను,దొరెపల్లి రవి,బాణోత్ రామూర్తి నాయక్,దారావత్ కీమా నాయక్ పాల్గొన్నారు

## వరద బాధితుల సహాయార్థం

# రూ.2 లక్షల చెక్కు అందజేత



**అక్షర విజేత ఖమ్మం :-** జయవిలాసిని రియల్ ఎస్టేట్ బాధ్యులు కుంచపు రాంబాబు రూ. 2లక్షల చెక్కును మున్నేరు వరద బాధితుల సహాయార్థం తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా ఎక్సైజ్ ఉద్యోగులు రూ. 25వేలను అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటితో పాటు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్ తదితరులు ఉన్నారు.

# రాదే కృష్ణ మూవీ ఈ నెల 20న థియేటర్లలో రిలీజు

**-ముదిగొండ మండల నివాసి నటించిన చిత్రం**




**అక్షర విజేత ముదిగొండ :-** '1980 రాధే కృష్ణ' మూవీ ఈనెల 20న థియేటర్లలో విడుదల అవు తుంది. ఈ సినిమా ప్రొడ్యూసర్ కూసుమంచి మండలం ముత్యాల గూడెంగ్రామానికి చెందిన వారు . ఈ సినిమా హీరో కూడా మన ఖమ్మం జిల్లా నివాసి. ఈ సినిమాలో ఒక మెయిన్ రోల్ విలన్ పాత్ర మన ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామానికి చెందిన కీర్తిశేషులు డిసిసిబి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ వేముల శ్రీనివాసరావు(శ్రీనన్న) నటించడం జరిగింది. ప్రేక్షకులందరూ సినిమా థియేటర్ కి వెళ్లి ఈ మూవీ చూసి ఆశీర్వదించి, ఆదరించగలరని కోరుతున్నాము.

# ఖమ్మంలో 980 మంది సిబ్బందితో పారిశుద్ధ్య పనులు



**అక్షర విజేత ఖమ్మం :-** నగరంలోని మొత్తం 60 డివిజన్లకు గాను 14 డివిజన్ల పరిధిలో 26 కాలనీలో వరద ముంపుకు గురై నాయి. ఆయా తోట్ల ఇండ్లు మరియు రహదారులపై మొరుగు బురద నీరు పేరుకుపోయింది. దీంతో వరంగల్ కార్పొరేషన్ నుంచి 150 మంది నల్లగొండ కార్పొరేషన్ నుంచి 50 మంది పంచాయతీ కార్మికులు 130 మంది ప్రైవేటు కార్మికుల 200మందిని పిలిపించారు. వీరికి తోడు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన 450 మంది కార్మికులను వరద ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులకు కేటాయించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి.

## ఎల్కూర్ గ్రామంలో ఇండియన్ పెట్రోల్ పంప్‌లో డీజిల్కు బదులు నీళ్లు వస్తున్నాయి





**అక్షర విజేత మల్దకల్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం లో ఎల్కూరు గ్రామంలో ఇండియన్ పెట్రోల్ బంక్ గత మూడు నాలుగు నెలల క్రితం కొత్తగా ఏర్పడింది అందులో నుంచి డీజిల్ పోసుకునే వాళ్లు గమనించారు ?1000 డీజిల్ పోసుకుంటే 500 రూపాయల డీజిల్ వస్తుంది 500 రూపాయల నీళ్లు వస్తున్నాయి దీన్ని గమనించిన గ్రామ ప్రజలు అక్కడికి చేరుకొని చెక్ చేసి అన్ని చూసిన తర్వాత దీన్ని వల్ల లక్షల్లో కొంటున్న వాహనాలు ఎన్నో చెడిపోయే అవకాశాలు ఉన్నాయి కాబట్టి వెంటనే దీన్ని అధికారులు పట్టించుకోని చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలందరూ కోరారు

## ఉపాధ్యాయులను సన్మానించిన వేముల భారతీ ప్రతాప్



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు పట్టణ మాజీ ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్ లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేముల ప్రతాప్ మాట్లాడుతూ, ఈ పాఠశాలలో లెక్కల మాస్టారుగా పనిచేస్తున్న ఊట్లపల్లి గ్రామానికి చెందిన బండారు మణికంఠ తన చిన్ననాటి స్నేహితుడని తనతో పాటు కలిసి చదువుకున్న మిత్రుడు ఇటీవల కాలంలో నూతనముగా ప్రభుత్వ టీచర్ ఉద్యోగాన్ని సంపాదించి ఇదే ఊరికి ఉపాధ్యాయుడిగా రావడం చాలా సంతోషకరమని. తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన మిత్రుడు మణికంఠ ఒకపక్క కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ ఒక ప్రైవేటు లెక్చరర్ గా కూడా పనిచేస్తూ మరోపక్క కుటుంబ పోషణ కోసం చిన్న దుకాణాన్ని సైతం నడిపిస్తూ కష్టపడి చదివి తన ఎంచుకున్న లక్ష్యాన్ని చేదించడం ఆశ్చర్యం కలిగించిందని వారు అన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని మన పిల్లల భవిష్యత్తును వారి భుజస్కంధాలపై వేసుకుని తీర్చిదిద్దే దిశగా ఉపాధ్యాయ వృత్తి సహకరిస్తుందని వారు అన్నారు అనంతరం ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు,

## న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు



**అక్షర విజేత అయిజ:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో న్యూ గీతాంజలి ఉన్నత పాఠశాల నందు పాఠశాల కరస్పాండెంట్ వెంకటేష్ అధ్యక్షతనలో నేడు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అనగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది కరస్పాండెంట్ వెంకటేష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ మద్రాస్ రెసిడెన్సీలోని తిరుత్తణి ప్రాంతంలో తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో ప్రస్తుత తమిళనాడులోని తిరువల్లూర్ జిల్లాలో ఆయన జన్మించారు ఆయన మాతృభాష తెలుగు ఆయన తల్లి పేరు సీతమ్మ.ఆయన బాల్య జీవితం తిరుత్తణి, తిరుపతి ప్రాంతాల్లో గడిచింది.ఆయన తండ్రి రెవిన్యూ అధికారిగా పనిచేశారు తిరుత్తణిలోని ప్రైమరీ బోర్డు హైస్కూల్‌లో ప్రాథమిక విద్య ముగియగా,తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథర్ మిషన్ స్కూల్‌లో సైతం ఆయన చదువుకున్నారు.మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. అనంతరం ఎం.ఎ. పూర్తిచేశారు .కోల్‌కతా ,యూనివర్సిటీలోని కింగ్ జార్జ్ వి చైర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ ప్రొఫెసర్‌గా 1921నుంచి 1935వరకు పనిచేశారు.ఆ తర్వాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో 1936 నుంచి 1952 వరకు పనిచేయడం విశేషం ఆయన ఉత్తమ అధ్యాపకుడిగా విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేస్తూ పలువురి ప్రశంసలనందు కున్నారు ఈ విధంగా ప్రతి విద్యార్థి మీ జీవితంలో ఉన్నత స్థానాలను అధిగమించాలని చెప్పడం జరిగింది అనంతరం ఉపాధ్యాయు లందరినీ పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## ఉప్పేరు పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**అక్షర విజేత ధరూర్:** స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు డి గౌరీశంకర్ అధ్యక్షతన ఉపాధ్యాయ బృందం అంతా ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. పాఠశాల ఉపాధ్యా యుడు పి నారాయణ రావు రాజ్యలక్ష్మి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సత్కరించడం జరిగింది. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకునే విధంగా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, గొప్పవారు గా ఎదగాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ఉపాధ్యాయులు. ఎస్ ప్రతాప్ సాయి సుధాకర్ యువరాజ్ నారాయణ రావు రాజ్యలక్ష్మి హితబోధ పలికారు .విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయి లో ఉండడానికి క్రమశిక్షణ, నిర్దిష్టమైన ప్రణాళిక అంకితభావంతో స్వతహాగా చదివేలా ఉండాలని హితబోధ పలికారు. ఈ కార్యక్రమం విద్యార్థులను ప్రభోదించేలా ఇన్స్పిరేషన్ కలిగేలా జరిగిందని మంచిగా చదివితే మీరు కూడా మాలాగే భవిష్యత్తులో ఉపాధ్యాయులు ..డాక్టర్లు, ఇంజనీర్లు కావచ్చని. ఈ సంవత్సరం



పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గౌరీశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి ఉమాదేవి రాజేందర్ జగదీశ్వర చారి రంజిత్ కుమార్ నారాయణరావు రామకృష్ణ సాయి సుధాకర్ జయరాజ్ సంపత్ కుమార్ యువరాజ్ ఎస్.ప్రతాప్ రాజ్యలక్ష్మి ఉపాధ్యాయులు.మరియు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ దివ్యభారతి కవిత మల్లేశ్వరి గణేష్ లు పాల్గొన్నారు

## యూనివర్సలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత తల్లాడ:** స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టీ కే ప్రసన్నన్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థులను మంచి ఒక భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు పాఠశాల ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ఉత్తమ ఉపాధ్యాయులకు, శాలువాలతో బహూకరించి షీల్డ్ లు అందజేశారు. హై స్కూల్ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా



మనిషా, ప్రైమరీ విభాగంలో ఎం రమాదేవి, ప్రీ ప్రైమరీ విభాగంలో వెంకటమను ఎంపిక చేసి వారిని సన్మాని ంచారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యాకోబ్ సార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోహన్ సార్, రమేష్ సార్, అరుణ ,నాగమణి, సమత, సిరి బీజాంబి, కృష్ణవేణి, రోహిణి, శ్రావణి, లావణ్య, రాము, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర చైతన్య సభ కరపత్రిక ఆవిష్కరించిన గద్వాల్ ఎమ్మెల్యే

**అక్షర విజేత గద్వాల్ టౌన్ :** దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో 27 సెప్టెంబర్ 2024న జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య మహాసభ హైదరాబాద్ నగరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగాజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే ఆఫీసు నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య



సభ కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు డి వెంకటన్న, శాంతిరాజు, తాటికుంట తిరుమల్, ఎస్ తిరుమలేష్, మన్నపురం రాముడు, సురేష్, కిరణ్ కుమార్ నాయకులు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, పిడిఎస్యు రాజు, ధరూర్ రామన్న, ధర్మ నాయుడు, గోవిందు, భగీరథ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షలు ప్రారంభం




**అక్షర విజేత కృష్ణ:** గత నెల 18వ తారీఖున ముడుమాల్ గ్రామంలోని దళితులను గుడిలోకి రానివ్వకుండా దళితుల పెళ్లిని అడ్డుకొని అవమాన పరిచిన పూజారి చక్రపాణి పై ఎఫ్ఐఆర్ నమోదయి నేటికీ దాదాపు 20 రోజులు కావస్తున్నా కూడా పూజారి చక్రపాణిని పోలీసులు అరెస్టు చేయకపోవడాన్ని మరియు గత కొన్ని సంవత్సరాలుగా ఏకకాలంలో రెండు ప్రభుత్వ ఉద్యోగ జీతభత్యాలు పొందుతున్నడని ముడుమాల్ దళిత న్యాయ పోరాట కమిటీ నాయకులు సంబంధిత అధికారులు అయినా ఎంపీడీవో గారికి ఎమ్మార్వో గారికి తెలియజేసినప్పటికీ కూడా ఇంకా అతడిని ఉద్యోగం నుండి సస్పెండ్ చేయక పోవడాన్ని నిరసిస్తూ ముడుమల్ దళితులను కించపరిచిన మరియు ఒకే కాలంలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి అతడిని ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ రిలే నిరాహార దీక్షలకు పిలుపునివ్వడం జరిగిందని అందులో భాగంగానే మొదటిరోజు రిలే నిరాహార దీక్షను ఘనంగా విజయవంతం చేయడం జరిగిందని ముడుమల్ దళిత న్యాయ పోరాట కమిటీ నాయకులు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ముడుమల్ దళిత న్యాయ పోరాట కమిటీ నాయకులు-అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు పృథ్వీరాజ్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు జీర్లల్ నగేష్ మాదిగ,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, టివిస్ ఎమ్మార్పీఎస్ నాయకులు బొప్పల్లి వెంకటేష్, నారాయణ, అంబేద్కర్ యువజన సంఘంఅధ్యక్షులు ఉప్పరపల్లి బాలకృష్ణ, ముడుమల్ గ్రామస్తులు నాగప్ప, మారెప్ప కే ఎన్ పి ఎస్ కార్యకర్త, దాసరి వెంకటప్ప, తిమ్మప్ప,కృష్ణ,ఓబ్లేష్, లక్ష్మణ్,తిరుమలేష్, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ క్రియాశీలక సభ్యులు తల్వార్ నరేష్,రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో ప్రజలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం

## చంద్రశేఖర్ యాదవ్




**అక్షర విజేత చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ చినుకు పడిన క్షణం నుంచి జనంలోనే ఉన్న కాంగ్రెస్ నాయకులు వరదలు చనిపోయిన సైంటిస్ట్ సునావత్ అశ్విని కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం పరామర్శించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలు కాకముందే ఘోర ప్రకృతి వైపరీత్యం జరిగింది. బి ఆర్ ఎస్ ప్రధాన ప్రతిపక్షం సహకరించ పోగా విమర్శలు వర్షాలపై 39 మంది బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ప్రజలను మర్చిపోయి విమర్శలు చేస్తున్నారు. కెసిఆర్ ప్రజల సొమ్ముతో ప్రతిపక్ష నేత హోదా అనుభవిస్తూ గడప దాటలేదు. జైలు నుంచి వచ్చిన బిడ్డను ఆశీర్వదించడానికి కేసీఆర్ సమయం ఉంటుంది. కానీ వరదలో ఉన్న జనాన్ని పరామర్శించడానికి గడప దాటరు. కేటీఆర్ ట్విట్టర్లో లొల్లి పెట్టడానికి పనికొస్తాడు. 2021 వరంగల్ మునక, ఏటూరు నాగారం మునక పైసా పరిహారం ఇవ్వలేదు బి ఆర్ ఎస్ ప్రభుత్వం. 30 మంది చనిపోయిన పరామర్శించలేదు. సిగ్గు మాలిన బిఆర్ఎస్ ప్రతిపక్ష నాయకులు అధికారంలో ఉన్నప్పుడు. నేరెళ్ల ఘటనలో 3 ముగ్గురు చనిపోయిన పరామర్శించలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కొండగట్టులో 63 మంది చనిపోయిన పరామర్శించలేదు, కన్నెత్తి చూడలేదు. 2023 శ్రీశైలం జలవిద్యుత్ ప్లాంట్ లో 9 మంది చనిపోయిన చూడలేదు. తెలంగాణ ఉద్యమకారులు గూడ అంజన్న, కేశవరావు జాదవ్ ఒంటి ఉద్యమ కారులు చనిపోయిన పరామర్శించలేదు, చూడలేదు. మీరా విమర్శలు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం పైన. తెలంగాణ సమాజమే మిమ్మల్ని చూసి టిఆర్ఎస్ నాయకులను చూసి సిగ్గుపడు తున్నారు. చేతనైతే గవర్నమెంట్ కు సహకరించండి, లేదంటే ఊరుకోండి. చిల్లర మాటలు బట్టకాల్చి మీదవేయడం బంద్ చేసుకోండి మంచిగుంటది అని తెలియజేస్తున్నాము.

# ముడుమాల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**అక్షర విజేత కృష్ణ:** విద్యావ్యవస్థ పటిష్టతకు కృషి చేద్దాం అని PRTU టివిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై జనార్ధన్ రెడ్డి అన్నారు సమాజాన్ని మార్చే శక్తి మనచేతుల్లోనే ఉందని ముడుమాల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో PRTU టివిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై జనార్ధన్ రెడ్డి, కృష్ణ మండల నోడల్ నిజాముద్దీన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ యస్ జయమ్మ, పి నింగమ్మ, డి శేఖర్ బి టి ఎం ఫౌండేషన్ అధినేత బి తిమ్మయ్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా మాట్లడడం ఈ జరిగింది అని ఈ సందర్భంగా విద్యావ్యవస్థ పటిష్టత, విద్యార్థుల చదువు, పాఠశాలల అభివృద్ధి, తల్లిదండ్రుల సహాయ సహకారాలు, బడి బాధ్యత, సామాజిక రుగ్మతల రూపుమాపడం తదితర సమస్యల గురించి వివరించారు అదేవిధంగా సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర, , డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి, సావిత్రి భాయి పూలే సేవలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, సేవలను కొనియాడారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరిని శ్రీ నిజాముద్దీన్ మరియు శ్రీ దండు శేఖర్ గార్లు శాలువ, మెమెంటో, బహుమతితో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. అదేవిధంగా విధంగా బోధనేతర సిబ్బందిని శాలువ, బహుమతితో సన్మానించినైనది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుర్మన్న, శ్రీనివాసులు, మాధవి, మీనా కుమారి, గాయత్రి, రమణ, రాధరాణి, లక్ష్మీ నారాయణ, డి సదానంద్, జి సురేష్, కలిమొద్దిన్, డి మహేశ్వరి, డి నిజగుణ శివయోగి, బి అంజప్ప, సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, మునిబాయి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ చేతులమీదుగా కరపత్రాలు విడుదల



**అక్షర విజేత కృష్ణ:** కృష్ణ మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను కృష్ణ మండల ఎమ్మార్వో గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది అని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరవ ఎమ్మార్వో గారు సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి జింధప్ప, అసెంబ్లీ నాయకులు సందకృష్ణ , మహదేవ్,భీమరాజు,కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ థెరిస్సా 27వ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత పాల్వంచ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లో కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచ బస్ స్టాండ్ దగ్గర గల ప్రాజెక్టు హాస్టల్ నందు గల విశ్వమాత మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి 27వ వర్ధంతి ఘన నివాళులు అర్పించి మదర్ థెరిస్సా గురించి కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ, మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం అని ఆమె చేసిన సేవలు వెల కట్టలేనివాని నిరాశ్రయులు అభాగ్యులు కాదు పేదలు కుష్టు రోగులు క్షతగ్రాస్తులు క్షయ వ్యాధి వారు అనాధ పిల్లపై ఆమె చూపించిన ప్రేమ మరువ లేనివని.మదర్ థెరిస్సా తన యవజ్జీవితన్నీ పెద ప్రజల శ్రేయస్సు కోసం పెద ప్రజల కోసం కృషి చేసిన మహనీయురాలు మదర్ థెరిస్సా అని విశ్వమాత గా పేరు తెచ్చుకున్న ఏకైక మహిళా మదర్ థెరిస్సా కే సొంతం అని.మదర్ థెరిస్సా భారతరత్న అవార్డు గ్రహీత నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో కటుకూరి వేంకటేశ్వర్లు.కిన్నెర శిరోమణి. విజయబానోతు లీల. అలివేలు. కాకటి రాములు. జర్పాల మాంగ్య వెల్పుల నవీన్ కుమార్.గట్టిగుండే అజయ్ కుమార్ నెలమర్రి సురేష్.సగుర్తి కోటేశ్వర రావు. కనకం ప్రసాదు మేషపోగు జీవన్ కుమార్.ఇసనపల్లి వంశీ.తెల్లూరి వెంకన్న. తదితరులు పాల్గొన్నారు,

# వరద బాధితులను పరామర్శించిన తుమ్మల



**అక్షర విజేత ఎర్రుపాలెం:** భారీ వర్షాలకు అతలాకుతలమైన ఎర్రుపాలెం మండలం వరద బాధితులను గురువారం పరామర్శించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు. మండల పరిధిలోని పెద్ద గోపవరం రెవిన్యూ పరిధిలోని రైతులు వేసినపంట పొలాలు వరద దాటికి పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితులను చూసి చలించి పోయారు. గరిగంటి గోపి ప్రసాద్ ఎస్.కె బాబుకు చెందిన పంటపొలాలను పరిశీలించి రైతులకు అండగా ఉంటామని ఎట్టి పరిస్థితుల్లో అధైర్యం చెందవద్దని రైతులకు భరోసా ఇచ్చారు.అనంతరం ముంపుకు గురైన ప్రదేశాలను సందర్శించి తక్షణ చర్యల్లో భాగంగా సమగ్రమైన సర్వే చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. వారి వెంట ఖమ్మం జిల్లా డి ఈ ఓ పుల్లయ్య,ఎ డి ఓ విజయ్ చందర్,మండల వ్యవసాయ అధికారి ఏవో రాధా, ఎమ్మార్వో మన్నే ఉషా శారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండారు నరసింహారావు, మల్లెల లక్ష్మణరావు,శీలం ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అక్రమ కట్టడాన్ని సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్

**-ధన్యవాదాలు తెలియజేసిన బాధితుడు చల్లా మణి**




**అక్షర విజేత ఖమ్మం :-** నగర మున్సిపల్ కమిషనర్ గారికి థాంక్యూ సార్ ఎందుకంటే ఖమ్మం నడిబొడ్డున మామిల్లి గూడెం రవి స్వీట్ కాంప్లెక్స్ పక్కన హౌస్ నెంబర్ 10-2-5 గళ్ళ స్థలంలో కోర్టులో మూడుసార్లు గెలిచి ఉన్న OS NO.225 /1999 రెండోసారి గెలిచిన ఏ ఎస్ .NO.76/2007 మూడోసారి గెలిచిన OS.NO.557/2015 మూడు సార్లు గెలిచిన స్థలం పసుమర్తి శ్రీనివాసరావు వెంకటేశ్వరమ్మ జయంతు సూర్యనారాయణ కబ్జా చేసి అక్రమ కట్టుబడి కడతానికి ప్రయత్నిస్తున్న ఎటువంటి పర్మిషన్ లేకుండా బిల్డింగ్ కి దొంగ కట్టుబడి కడుతున్న తరుణంలో మున్సిపల్ కమిషనర్ గారు సకాలంలో స్పందించి ఈరోజు 5/9/2024 నాడు అక్రమ కన్స్ట్రక్షన్ ని సీజ్ చేశారు మున్సిపల్ కమిషనర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్న చల్లా మణి

# అలంపూర్ మార్కెట్ కమిటీ జీవో విడుదల



**అక్షర విజేత అయిజ:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉప్పరి దొడ్డప్ప మరియు వైస్ చైర్మన్ గా పచ్చర్ల కుమార్ అలంపూర్ మార్కెట్ కమిటీ జీవో పత్రాన్ని ఈరోజు ఏఐసిసి కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే డా.ఏస్ ఎ సంపత్ కుమార్ చేతుల మీదుగా కమిటీ చైర్మన్ దొడ్డప్ప మరియు వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ అందుకోవడం జరిగింది హైదరాబాదులోని సంపత్ కుమార్ నివాసంలో జీవో పత్రాన్ని అందుకున్న అనంతరం సంపత్ కుమార్ కి శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి కృతజ్ఞతలు తెలియజేసిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ గారు ఈ సందర్భంగా వారికి ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# జేఏసి జిల్లా అధ్యక్షులు మాదాస్ శ్రీనివాస్‌కి మాతృవియోగం

## నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల సోమయ్య



**అక్షర విజేత ఖమ్మం :-** తెలంగాణ ఉద్యమకారుల జేఏసి జిల్లా అధ్యక్షులు మాదాస్ శ్రీనివాస్ కి మాతృ మూర్తి సోమ లక్ష్మి (81) క్యాన్సర్ తో మృతి చెందారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామంలో ఆమె భౌతిక కాయానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల సోమయ్య సందర్శించి నివాళు లర్పించారు. ఈ నివాళు లర్పించిన వారిలో తెలంగాణ ఉద్యమకాల సంఘం నాయకులు తేలూరి వెంకట్ పిడతల రామ్మూర్తి అంగడి బిక్షం కల్వకుంట్ల లత వర్త్య రాజేష్ వీరబాబు ఏపూరి సత్యనారాయణ వెంకటేశ్వర్లు చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలి ఎమ్మెల్యే జారే

**నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్డ్ మోడల్ గా మారుస్తానన్నా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**





**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజవర్గంలో మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్.సిఎంఆర్ఎఫ్ రెండవ విడత చెక్కులు పంపిణీలో భాగంగా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట పెరాయిగూడెం అల్లిగూడెం నారంవారిగూడెం భీముడుగూడెం అచ్యుతాపురం గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు చెక్కులను అందించారు.అదే గ్రామపంచాయతీలో పర్యటించి గ్రామస్తుల ద్వారా పలు సమస్యలు తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా పక్కా ఇళ్ల సమస్యను గమనించి త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ.ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని రేషన్ కార్డు లేని వారికి రేషన్ విపిస్తానని అన్నారు, ప్రభుత్వ రేషన్ దుకాణాన్ని సందర్శించి నిల్వలను పరిశీలించారు. ఇటీవల వర్షాలకు కోతకు గురైన రోడ్లను పరిశీలించి మండలంలో కోతకు గురైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ప్రతి పంచాయతీలలో వార్డుల్లో తిరుగుతారని చెత్తాచెదారం లేకుండా అధికారులు చూడాలని ఏ అధికారైనా పనిలో అలసత్వం వహిస్తే సహించేది లేదని నన్ను నమ్మి నాకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకూడదని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. కేదార్నాథ్ మిండా హరి.ఆళ్ల నాగేశ్వరరావు.నార్లపాటి రాములు. వేముల భారతి ప్రతాప్.పణి. బూసి పాండురంగ.బండారుమహేష్. దాది వెంకటేశ్వరరావు. తాసిల్దార్ కృష్ణ ప్రసాద్. ఆర్ఐ కృష్ణ. ఎంపీడీవో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల్ పోలీస్

**ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు**




**అక్షర విజేత గద్వాల్ టౌన్:** గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్.ఎ.ఎల్.డి కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా యు.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ పరిక్షల ఓరియంటేషన్ ప్రోగ్రామ్ కు లిజిల్లా ఎస్పి టి.శ్రీనివాస రావు తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీస్ ఎగ్జామ్స్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులకు పరీక్షల యొక్క సిలబస్, ప్రిపరేషన్ పై అవగాహన కల్పించడం అన్నారు. జిల్లా కలెక్టర్ తమ వ్యక్తిగత మరియు వృత్తిగత రంగాలలో సొంత అనుభవాలను వివరించారు. ఐఏఎస్ స్థాయికి చేరుకోవాలంటే, ప్రతి ఒక్కరిలోనూ నిరంతరం శ్రమ, పట్టుదల మరియు ప్రేరణా ఎంతో కీలకమని అన్నారు. పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించాలంటే కేవలం ఒక రోజు మాత్రమే కాకుండా ప్రతిరోజూ క్రమంగా చదువుకోవడం అవసరమని అన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించి, ఒక ఉద్దేశంతో చదవాలని అన్నారు. సిలబస్, మోడల్ పేపర్లు, బేసిక్స్ , న్యూస్ పేపర్ వీటి దృష్ట్యా పరిక్షలకు సిద్ధం అవ్వాలని అన్నారు. హార్డ్ వర్క్ తో పాటు స్మార్ట్ వర్క్ కూడా ప్రాధాన్యం కలిగి ఉండలాని, ఆన్లైన్ క్లాసులు, గ్రూప్ స్టడీ ద్వారా నాలెడ్జ్ పెంపొందించుకోవడం అవసరమని అన్నారు. గ్రూప్ వారిగా సబ్జెక్టులను చదవడం, డిస్కస్ చేయడం వల్ల టైమ్ సేవ్ చేయడమే కాకుండా, మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహద పడుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ వృత్తి అనుభవాలను పంచుకుంటూ, యువతకు స్ఫూర్తి కల్పిస్తూ ,కఠిన శ్రమతో కూడిన ప్రణాళికను పాటిస్తే తప్పకుండా విజయాలు సాధించగలమని అన్నారు. హైదరాబాద్‌లో మాత్రమే కాదు, గద్వాలలో కూడా సివిల్స్ కు సిద్ధమవుతున్న విద్యార్థులకు మంచి కోచింగ్ క్లాసులు అందిస్తామని తెలిపారు. ఏదైనా చేయగలమనే ఆత్మవిశ్వాసం, నమ్మకం ఉండాలని, నీలో ఉన్న బద్దకాన్ని,అపనమ్మకాన్ని నా వల్ల కాదు అనే ఆలోచనలను తీసి వేసి చక్కటి ప్రణాళిక చేసుకొని చదివితే ఇతరులకు ఆదర్శంగా నిలవగలమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఒక మంచి నిర్ణయం తీసుకొని ఉన్నత లక్ష్యాల వైపు వెళ్లాలని కోరారు.మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం ద్వారా, యువతులకు గొప్ప అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం డ్రగ్స్ వల్ల జరిగే దుష్ఫలితాల, షీ టీం పోస్టర్స్, ట్రాఫిక్ నియమాల పోస్టర్స్ జిల్లా కలెక్టర్ తో కలసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.కాలందర్ భాష, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక,ఈ.డి ఎస్.సి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ చంద్ర మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల దొంగల్ని పట్టుకున్న ఎస్ఐ నవీద్



**అక్షర విజేత కృష్ణ:** కృష్ణ మండలకేంద్రంలో ఉదయం అందాజా ఎనిమిది గంటల సమయంలో తుకారం రాథోడ్ సన్నాఫ్ గోబ్రా నాయక్ కులం:లంబాడి వృత్తి:కూలీ బద్దేపల్లి తండా గుర్మిత్క్ ల్ తాలూకా యాదగిరి డిస్ట్రిక్ట్ కర్ణాటక రాష్ట్రానికి చెందిన నిందితుడిని గొర్రెల దొంగతనం కేసులోఅరెస్ట్ చేసి ఒక టవేరా వాహనం మరియు ఒక స్కూటీ మరియు 1,65,000 రూపాయలు సీజ్ చేసి రిమాండ్ కు పంపడం జరిగినది అని ఇదే కేసులో గతంలో ఇద్దరు నిందితులను కూడా అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగినది. వీరు కున్సీ హిందూపూర్ వంటి హైవే పక్కన గ్రామాలలో గొర్రెలను దొంగతనం చేస్తుంటారని మక్తల్ సీఐ కృష్ణ ఎస్సై తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబంది పాల్గొన్నారు

